విదేశాల్లో రెంట్ , లీజ్‌పై పెట్టుబడి..
లాభాలు అంటూ బురిడీ

సిటీబ్యూరో, ఏప్రిల్ 21(నమస్తే తెలంగాణ): విదేశాల్లో లీజు, కిరాయిలకు సంబంధించిన వ్యాపారంపై పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు సంపాదించవచ్చు అంటూ సైబర్‌నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపారు. సాధారణంగా రెంట్, లీజ్‌లకు సంబంధించిన ప్రాపర్టీల వివరాలు ఇవ్వడం, తీసుకోవడానికి ప్రజలకు సౌకర్యార్థంగా ఉండేలా చాలా వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి పేరున వెబ్సైట్లను ఎరగావేసి ఉన్నత స్థానాల్లో ఉన్న వారిని సైతం ఈజీగా సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. ఈ సైబర్‌నేరగాళ్లబారిన పడి బ్యాంకు ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, తదితరులు లక్షల్లో పోగొట్టుకుంటున్నారు. ఇందులో భాగంగానే.. ఇటీవల గుర్రంగూడకు చెందిన ఓ ఉద్యోగి వాట్సాప్‌కు వచ్చిన మెసేజ్‌కు స్పందించాడు. ఆన్‌లైన్ జాబ్స్ మొబైల్ నుంచి చేసుకోవచ్చు అని ఉన్నది. దీన్ని పరిశీలిస్తుండగానే .. ఈరా అనే పేరుతో ఓ మహిళ ఫోన్ చేసింది.. తాను గ్లోబలైజేషన్ పార్టనర్స్ కంపెనీలో హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నాను.. మీ వివరాలు అమెరికాలోని రెంట్ డాట్ కంపెనీ సిబ్బందికి ఇచ్చామని, వాళ్లు మీతో మాట్లాడుతారంటూ ఫోన్‌చేసి చెప్పింది. ఆతర్వాత అనామిక పేరుతో యువతి.. తాను రెంట్ డాట్ కంపెనీ నుంచి మాట్లాడుతున్నానని.. తమ సంస్థ వెబ్సైట్ స్టూడియోస్ రెంట్ డాట్ కాం విదేశీ ఆస్తులను గుర్తించి.. కావాల్సినవారికి అందజేస్తుందని, ఈ వ్యాపారంలో పెట్టుబడి పెడితే రోజుకు మంచి లాభాలు సంపాదించవచ్చని సూచించింది. వెంటనే బాధితుడు దీనిపై ఇంటర్నెట్లో ఆరా తీయగా.. రెంట్ డాట్ కాం అనే సంస్థ పేరు ఉండడంతో నిజమని నమ్మి .. మొదట పదివేల రూపాయలు పెట్టుబడి పెట్టగా.. రూ.15,200 లాభం అంటూ వచ్చింది. ఆ తర్వాత రూ.21000 పెట్టగా రూ.41000 లు, రూ. 30000పెట్టగా రూ. 44,800 లాభంగా సైబర్ నేరగాళ్లు పంపించారు. ఇదంతా నిజం అని నమ్మిన బాధితుడు రెండు లక్షల రూపాయలు తన భార్య ఖాతానుంచి సైబర్ నేరగాళ్లు చూపించిన ఖాతాకు బదిలీ చేశాడు. అయితే మరుసటి రోజు మీ వాలెట్‌లో నెగిటివ్ బ్యాలెన్స్ రూ. 3,59,000 ఉందని, మీరు వెంటనే వాలెట్ రీచార్జి చేయాలంటూ సూచించారు. ఆలోచిస్తుండగానే రూ. 6. 50 లక్షలు వాలెట్ నెగిటివ్‌లోకి వెళ్ళిందని మళ్లీ ఫోన్ వచ్చింది. మళ్లీ ఆలస్యం చేయడంతో రూ.13.6 లక్షలు నెగిటివ్ బ్యాలెన్స్ లోకి వెళ్ళింది. వాలెట్‌ను పూర్తిగా నింపితే మీరు రూ. 44 లక్షలు క్లైమ్ చేసుకునే వీలుందని సైబర్ నేరగాళ్లు సూచించారు. అప్పటికే రూ11.72 లక్షలు పెట్టుబడిగా పెట్టిన బాధితుడికి, నేరగాళ్లు చెప్పే విషయంపై అనుమానం వచ్చింది. దీనిపై పూర్తిగా ఆరా తీయగా ఇదంతా ఫేక్ అని తెలిసింది. ఈ విషయంపై బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కరెంట్ షాక్‌తో చంపి.. పూడ్చిపెట్టి..

భర్తను కడతేర్చిన భార్య..
సహకరించిన సోదరి, ఆమె భర్త
కేపీహెచ్‌బీ కాలనీలో ఘటన..

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 21: కేపీహెచ్‌బీ కాలనీలో దారుణం చోటుచేసుకున్నది. అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్న భర్తకు కరెంట్ షాక్ ఇచ్చి హత్య చేసింది ఓ మహిళ. ఆపై నిర్మానుష్య ప్రదేశంలో పూడ్చి పెట్టి.. ఎవరికి అనుమానం రాకుండా ఊరికి వెళ్లింది. ఇందుకు ఆమె సోదరి, ఆమె భర్త సహకరించారు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం, పాత లింగయ్య పల్లి గ్రామానికి చెందిన బోయిని సాయిలు (45), కవిత (42) లకు 20 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. అయితే.. పెళ్లయిన కొద్ది రోజులకే కవిత ప్రవర్తన అనుచితంగా ఉండడంతో.. భార్యాభర్తలు విడివిడిగా ఉంటున్నారు. సాయిలు పిల్లలతో కలిసి ఊరిలో.. కవిత హైదరాబాద్‌కు వచ్చి ఉంటుంది. ఆమె ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటుందని సమాచారం. అప్పుడప్పుడు ఊరికి వెళ్లి భర్త, పిల్లలను కలిసి తిరిగి నగరానికి వస్తుండేది. ఈ క్రమంలో ఈనెల 12న ఊరికి వెళ్లిన కవిత.. భర్త సాయిలును కలిసి.. హైదరాబాద్‌లో ఉద్యోగం చూపిస్తాను అంటూ తీసుకొచ్చింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని మిత్ర హిల్స్ ప్రాంతంలో నివసిస్తున్న తన సోదరి జ్యోతి, ఆమె భర్త మల్లేశ్‌లు నివాసం ఉంటున్న గుడిసెకు కవితా, సాయిలు వచ్చారు. ఈనెల 18న భార్య కవిత ప్రవర్తనపై సాయిలు గొడవ పడ్డాడు. దీంతో కవిత.. తన సోదరి జ్యోతి, ఆమె భర్త మల్లేశ్‌లు కలిసి సాయిలు ను హతమార్చాలని పథకం వేసుకున్నారు. వెంటనే కరెంట్ షాక్ ఇచ్చి సాయిలును హత్య చేశారు.

హత్యకు గురైన బోయిని సాయిలు

శవాన్ని మూటలో కట్టి..

సాయిలు చనిపోయాడని నిర్ధారించుకున్న ఆ ముగ్గురు.. శవాన్ని మాయం చేయాలనుకున్నారు. శవాన్ని మూటలో కట్టి ఆటోలో వేసుకొని ఊరికి వెళ్లే మార్గమధ్యలో ఎక్కడైనా నిర్మానుష్య ప్రదేశంలో పూడ్చి పెట్టాలనుకున్నారు. అక్కడే ఓ ఆటోను మాట్లాడుకున్నారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత ఆటో డ్రైవర్‌కు అనుమానం వచ్చి మూటలో ఏముందని వారిని ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానం చెప్పారు. దీంతో వారు.. తమపని కాదని నిర్ణయించుకొని తిరిగి జ్యోతి, మల్లేశ్‌లు నివాసముండే ఇంటికి మూటతో చేరుకున్నారు. ఆ తర్వాత రాత్రి సమయంలో వారు నివాసం ఉండే ప్రాంతానికి సమీపంలో నిర్మానుష్య ప్రదేశానికి మృతదేహాన్ని తీసుకెళ్లి నిర్మాణ వ్యర్థాల కింద పూడ్చిపెట్టారు. ఎవరికి అనుమానం రా కుండా ఉండాలని.. కవిత మరునాడు సొంత ఊరికి వెళ్ళింది. భర్త సాయిలు ఇసుక పనికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని అబద్ధం చెప్పింది. పొంతన లేని మాటలు చెబుతున్న కవితపై అనుమానం వచ్చిన సాయిలు తల్లి, పిల్లలు ఊరి పెద్దలకు విషయాన్ని చెప్పారు.

నిందితురాలు కవిత

ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో..

మృతదేహాన్ని మాయం చేసేందుకు మాట్లాడుకున్న ఆటో డ్రైవర్ వాళ్లకు సహకరించకపోగా... మరునాడు వారిపై అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మరోవైపు ఊరు నుంచి పెద్దలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు... జ్యోతి, మల్లేశ్ ఇంటికి వెళ్లి ఆరా తీశారు. చివరకు కవిత....తన భర్త సాయిలు హెచ్‌ఐవీ తో బాధపడుతున్నాడని, అనుమానంతో తనను పెళ్లయినప్పటి నుంచి వేధిస్తున్నాడని, ఆ వేధింపులను భరించలేక తన సోదరి జ్యోతి, ఆమె భర్త మల్లేశ్‌ల సహకారంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. అనంతరం సాయిలు మృతదేహాన్ని పూడ్చి పెట్టిన ప్రదేశాన్ని పోలీసులకు చూపించా రు. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ రాజశేఖర్ రెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మండల రెవెన్యూ అధికారుల సహకారంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. సాయిలు హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

నీళ్ల ట్యాంక్‌లో మహిళా మృతదేహం లభ్యం

ముషీరాబాద్, ఏప్రిల్ 21 : అనుమానాస్పద స్థితిలో నీళ్ల ట్యాంక్‌లో ఓ మహిళా మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చేటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడలోని డీబీఆర్ మిల్లు నిర్మానుష్య ప్రదేశంలోని నీళ్ల ట్యాంకు నుంచి దుర్వాసన వస్తున్నదని పోలీసులకు సమాచారం అందింది. వారు అక్కడికి వెళ్లి చూడగా.. ట్యాంకులో కుళ్ళిన స్థితిలో మహిళా మృతదేహం కనిపించింది. దాదాపు మూడు నెలల పైనే అయి ఉండవచ్చునని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మహిళా వయసు దాదాపు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉంటుందని, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

చెరువులోకి దిగి.. నీట మునిగి..
తల్లి కండ్ల ఎదుటే కొడుకు మృతి

దుండిగల్, ఏప్రిల్ 21: అనుమానాస్పద స్థితిలో చెరువులో స్నానానికి దిగిన ఓ వ్యక్తి .. తన తల్లి కండ్ల ఎదుటే నీట మునిగి మృతి చెందాడు. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా, హత్నూరకు చెందిన వెంకటేశ్‌కు శ్వేతతో గతంలో వివాహమైంది. కుటుంబ కలహాల నేపథ్యంలో శ్వేత తన తల్లి గారి ఇల్లు అయిన మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఉంటుండగా, వెంకటేశ్ తన తల్లితో కలిసి ఐడీఏ బొల్లారంలో నివాసం ఉంటున్నాడు. తల్లీకొడుకులిద్దరూ చిత్తు కాగితాలు ఏరుకొని వాటిని విక్రయించగా వచ్చిన డబ్బులతో జీవనోపాధి పొందుతున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం చిత్తు కాగితాలు ఏరుకుంటూ బాచుపల్లిలోని బైరుని చెరువు వద్దకు చేరుకున్నారు. తల్లి చెరువు గట్టుపై కూర్చోగా.. వెంకటేశ్ స్నానం చేస్తానంటూ చెరువులోకి దిగాడు. కొద్దిసేపటికి నీటిలో మునిగిపోయాడు. ఎంతకీ బయటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లి పోలీసులకు తెలియజేసింది. పోలీసులు గజ ఈతగాళ్లు, డీఆర్ఎఫ్ సభ్యులతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా..మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ వైద్యశాల తరలించారు. కాగా.. వెంకటేశ్ పై అతని భార్య శ్వేత నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టినట్లు తెలుస్తుంది. దీంతో మనస్తాపానికి గురైన వెంకటేశ్ కావాలని చెరువులోకి దిగి ఆత్మహత్యకు పాల్పడ్డాడా...? లేదా ఈత రాక పోవడంతో నీటిలో మునిగి మరణించాడా.. అనేది తెలియాల్సి ఉందనిపోలీసులు పేర్కొన్నారు.

షటిల్ ఆడుతూ కుప్పకూలి వ్యక్తి మృతి

సైదాబాద్, ఏప్రిల్ 21: షటిల్ ఆడుతూ ఓ వ్యక్తి కుప్పకూలి మృతి చెందాడు. ఈ సంఘటన ఐఎస్ సదన్ డివిజన్, లక్ష్మీ నగర్ కాలనీలోని థీమ్ పార్క్ ఆవరణ లో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. సంతోష్‌నగర్ లో నివసించే తాజావుద్దీన్ (72) ఐఎస్ సదన్ చౌరస్తాలో స్థానికంగా మొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా ప్రతిరోజు లక్ష్మీ నగర్ థీమ్ పార్క్‌లో షటిల్ ఆతున్నాడు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం కూడా ష టిల్ ఆడటానికి వచ్చి మూడు గే ములు సరదాగా ఆడాడు. అనంతరం ఇంటికి వెళ్లే క్రమంలో పార్కు సమీపంలో ఒక్కసారిగా కింద పడిపోయాడు. దీంతో తోటి క్రీడాకారులు, స్థానికులు 108లో చికిత్స నిమిత్తం దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

తాజావుద్దీన్ (ఫైల్)

అధిక వడ్డీ పేరుతో ముంచారు..

2,500 మందిని మోసం చేసిన ఓం సాయిరామ్ ఫైనాన్స్ కంపెనీ..
డబ్బులు అడిగితే వేధింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు..
పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు..
పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భూనిర్వాసితులు ఆవేదన
న్యాయం చేయాలని వేడుకోలు..

ఖైరతాబాద్, ఏప్రిల్ 21 : అధిక వడ్డీ ఆశ చూపి ఓ బోగస్ ఫైనాన్స్ కంపెనీ తమను ముంచిందని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భూ నిర్వాసితులు వాపోయారు. సుమారు 2,500 మందికి ప్రాజెక్టు భూ సేకరణలో భాగంగా వచ్చిన పరిహారాన్నంతా ఓం సాయిరామ్ ఫైనాన్స్ కంపెనీలో పెట్టించి మోసగించారని, డబ్బులు తిరిగి ఇవ్వమని కోరితే వేధింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికే 103 మంది చనిపోయారని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. బాధితురాలు ఎల్లమ్మ మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి భూ నిర్వాసితులకు ప్రభుత్వం మార్కెట్ ధర ప్రకారం డబ్బులు చెల్లించిందని, సుమారు రూ.35లక్షలు ఆ ఫైనాన్స్ కంపెనీలో పెట్టుబడి పెట్టానని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా వడ్డీలు, అసలు ఇవ్వకుండా వేధిస్తున్నారని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే కొద్ది మందిని అరెస్టు చేసి అసలు నిందితులను పట్టుకోవడం లేదని, అబ్‌స్కాండింగ్ అని చెబుతున్నారని, వారు మాత్రం అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల వెంట తిరుగుతున్నారని పేర్కొన్నారు. 2,500 మంది భూనిర్వాసితుల వద్ద సదరు ఫైనాన్స్ కంపెనీ వందల కోట్లు వసూలు చేసిందని ఆరోపించారు. తమకు తమ జాగను కానీ, పెట్టుబడి కానీ వాపసు ఇవ్వాలని, లేని పక్షంలో తమకు ఆత్మహత్యే శరణ్యమన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా తిమ్మాజిపేట, గోరిటకు చెందిన డి. దస్తగిరి మాట్లాడుతూ.. తన కొడుకు తిరుపతయ్య 2010లో భారత ఆర్మీలో చేరాడని, కశ్మీర్‌లో పనిచేస్తూ అనేక ఆపరేషన్లలో పాల్గొన్నాడని, 2013 మార్చి 14న రోడ్డు ప్రమాదం కారణంగా నాగర్‌కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడని, ప్రభుత్వం తరపున రూ.40లక్షలు వస్తే సదరు ఫైనాన్స్ కంపెనీలో పెట్టుబడిపెట్టి మోసపోయానన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా నర్సాయిపల్లికి చెందిన నాగమ్మ మాట్లాడుతూ.. తాను సుమారు రూ.8.50లక్షలు ఫైనాన్స్ కంపెనీకి చెల్లించానని, రెండు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా సతాయిస్తున్నారన్నారు. తమకు అండగా నిలబడ్డ జిల్లా ఎస్పీలను బదిలీ చేయించారని తెలిపారు. తమ డబ్బులు తమకు ఇవ్వాలని సదరు ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకులను అడిగితే కేసులు పెట్టుకున్నావు కదా కోర్టులోనే తేల్చుకుందామని అంటున్నారన్నారు. నాగర్‌కర్నూల్‌కు చెందిన భాగ్యమ్మ మాట్లాడుతూ.. తాను రూ.8లక్షల పెట్టుబడి పెట్టానని, తమకు న్యాయం చేయాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల మంతా ధర్నా చేస్తే నెలరోజుల్లో సమస్య పరిష్కరిస్తానని చెప్పిన జిల్లా ఎస్పీ ఏడాది గడుస్తున్నా ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి స్థానికుడే అయినా దొంగల వంత పాడుతున్నారని ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ముఖ్యమంత్రి ఇంటి ముందు నిరసన కార్యక్రమాన్ని చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, అరుణోదయ విమలక్క ,తదితరులు పాల్గొన్నారు.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank) # 4-1-441, Troop Bazar, Hyderabad-500 001.
BRCC, Bkg. Department. Ph.: 040-24685557, www.tgcab.in

238th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **29.04.2025**. The EMD of **Rs. 10,000/-** will be collected in Cash on **production of PAN & Residence Proof (Xerox) along with originals between 01.00 PM and 01.30 PM** and the auction will begin at **01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **22.04.2025.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

SECUNDERABAD BRANCH: 787/21560, Pendyala Sujatha, 10-4-B/289, Addagutta, Near Ganesh Temple East Marredpally, Secundrabad. **BAGHLINGAMPALLY BRANCH**: 785/4806, Mohd Arifuddin, H.No.1-8-747/11/82, Sanjay Nagar, Nallakunta. **JUBILEE HILLS BRANCH:** (1) 787/31937, Mr Varada Leela Rajesh, Mahathma Gandhi Nagar, Shaikpet, Golconda, Hyd. (2) 787/32067, Mr Arnea Shiva Kumar, Rd.NO.2, Indira Nagar, Banjara Hills, Hyd. (3) 787/32134, Mr Pasham Hari Mohan, H.No.7-4, Balaji Nagar, Kodangal Mandal. (4) 787/32136, Mr Poonymoula Raju, Gaganmahal, Suraj Nagar, Domalguda, Hyd. (5) 787/32146, Mr Mohd Moinoddin, 8-3-239/S1/A, Yousufguda, Hyd. **SAROOR NAGAR BRANCH**: (1) 787/5973, Mrs Munukuntla Rajitha, H.No.3-1-185, Near Global Hospital, Goutham Nagar Colony, LB Nagar, Hyd. (2) 787/6021, Mr Munukuntla Nagaraju Goud, H.No.3-1-186, Goutham Nagar, Kasish Function Hall, LB Nagar, Hyd. (3) 787/6026, Mrs Banney Kumari C/o Banney Sridhar, Bhaga Singh Nagar, Saroornagar, Hyd. (4) 787/6029, Mr Sanem Shivakumar Goud, NTR Nagar, LB Nagar, Saroornagar, Hyd. (5) 787/6033, Mrs A.Santhosha, H.No.11-16-64/3, Bhagath Singh Nagar, Saroornagar, Hyd. (6) 787/6040, Mr Srinivas Pujari, F.No.301, 3rd Floor, Jillaguda, Near Syndicate Bank, Hyd. (7) 787/6045, Mrs T.Shwetha, H.No.3-217/4, P.No.75/1, Nandhi Hills, Meerpet, Hyd. (8) 787/6048, Mr Surepelly Srinivasulu S/oSurepally Laxmaiah, P.No.174, Abhtu Colony, V.Puram, Hyd. (9) 787/6065, Mr Mamidi Janaiah, P.No.28, Rd.No.11, Sri Venkatraman Colony, V.Puram, Hyd. **MEERPET BRANCH:** (1) 785/189, Mrs Jakka Anantha Laxmi, H.No.3-22, Prashanthi Hills, Meerpet, Saroornagar, Hyd. (2) 787/5918, Mrs Varudhini Alias Rakshitha, P.No.91, Rd.No.1, Prashanthi Hills, Meerpet, Hyd. **BADANGPET BRANCH:** (1) 787/6777, Mr Vadaparthi Shiva Prasad, P.No.42, Sri Venkateshwara Colony, Balapur X Road, Hyd. (2) 787/6828, Mrs Akasapu Ramadurga, P.No.119, Beerappa Colony, Badangpet, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)

ఎమ్మెల్సీ ఎన్నికలు.. పోలీస్ ఆంక్షలు

నగర, రాచకొండ కమిషనరేట్‌ల పరిధిలో అమలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 21(నమస్తేతెలంగాణ): హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నగర పోలీస్ కమిషనరేట్ పరిధితో పాటు రాచకొండ పరిధిలోని సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్‌లు సీవీ ఆనంద్, సుధీర్‌బాబులు పలు ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 23న ఎన్నికల పోలింగ్, 25న కౌంటింగ్ దృష్ట్యా ఈనెల 21న సాయంత్రం నాలుగు నుంచి 23 సాయంత్రం ఐదు గంటల వరకు, 25న ఉదయం ఆరుగంటల నుంచి 26న ఉదయం ఆరుగంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ సమయంలో మద్యం దుకాణాలు బంద్ చేయాలని , ప్రజల శాంతిభద్రతల దృష్ట్యా ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరగడానికి జంటనగరాల్లో మద్యం విక్రయించడానికి అనుమతులు లేవని, హోటళ్లు, రెస్టారెంట్లు మద్యం విక్రయించవద్దని సీపీలు ఆదేశాలిచ్చారు. 23న పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నుంచి జంటనగరాల్లో 5మంది కంటే ఎక్కువ మంది సమావేశాలు నిర్వహించడం, ఊరేగింపులు జరపడం, మైకులు వంటివి వాడడం, ఎలాంటి సమూహాలు ఉండకుండా నిషేధించడమైనదని, అందరూ ఈ ఉత్తర్వులను పాటించాలని సీపీలు పేర్కొన్నారు. 25న ఓట్ల లెక్కింపు సందర్భంగా రహదారులపై, బహిరంగప్రదేశాల్లో ఫైర్ క్రాకర్స్ ఖచ్చితంగా నిషేధించినట్లు తెలిపారు. 23న పోలింగ్ స్టేషన్లకు 200 మీటర్ల దూరంలో ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది ఉన్న సమావేశాలను నిషేధించామని తెలిపారు. ఈ నిషేధాంక్షలు 21న సాయంత్రం నాలుగు నుంచి 23వరకు , అలాగే 25న ఉదయం ఆరుగంటల నుంచి 26 ఉదయం ఆరుగంటల వరకు అమలులో ఉంటాయని సీపీలు తెలిపారు.

బాత్రూమ్‌లో జారిపడి
బాలిక మృతి

ఎర్రగడ్డ, ఏప్రిల్ 21 : నాలుగేళ్ళ పాపకు నూరేళ్లు నిండాయి. బాత్రూమ్ లో జారిపడి అపస్మారకస్థితిలోకి వెళ్లి..చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది. నిస్తేజంగా పడిన కుమార్తెను గుండెలకు హత్తుకుని లే బిడ్డా..లే అంటూ ఆ తల్లి గుండెలవిసేలా రోధించడం అందర్నీ కంటతడి పెట్టించింది. విషాదఛాయలు అలముకున్న ఈ ఘటన బోరబండలో చోటుచేసుకుంది. బోరబండ స్వరాజ్ నగర్ లో పశ్చిమ బెంగాల్ కు చెందిన పెయింటర్‌గా పనిచేసే ఎండీ రఫీక్.. తమ కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. శనివారం మధ్యాహ్నం దంపతులు ఎండీ రఫీక్, నిఫా ఇంట్లో ఉన్న సమయంలో వారి ముద్దుల గారాలపట్టి లామ్య (4) బాత్రూమ్ లోకి వెళ్ళింది. అక్కడ బాత్రూమ్ లో జారిపడి తలకు తీవ్రగాయాలై స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. జారిపడ్డ శబ్దం విన్న తల్లిదండ్రులు లామ్యను నిలోఫర్ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ పాప మృతి చెందింది. బిడ్డా.. అమ్మని వచ్చాను చూడరా.. లే బిడ్డా..లెమ్మంటూ ఆ తల్లి రోదించిన తీరు అందర్నీ కంటతడి పెట్టించింది. ఈ మేరకు బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెట్టుబడిపేరుతో మోసం.. నిందితుడు అరెస్ట్

సిటీబ్యూరో, ఏప్రిల్ 21(నమస్తే తెలంగాణ): స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధికలాభాలు ఇస్తామంటూ ఆశపెట్టి మోసం చేసిన కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రతీక్‌శుక్లా అనే వ్యక్తిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన 68 ఏళ్ల వ్యక్తి .. మూడు నకిలీ ఆన్‌లైన్ కంపెనీలు తనను మోసం చేశాయని పేర్కొంటూ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 5పైసా క్యాపిటల్ లిమిటెడ్, బార్‌డేస్, షందక్యాపిటల్ గ్రూప్ లిమిటెడ్ పేరుతో ఉన్న కంపెనీలు మోసం చేశాయని పేర్కొన్న బాధితుడు.. మొదట తనను వీఐపీ 5పైసా గ్రూప్ అనే లింక్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో చేర్చారని, ఆ గ్రూపు లో కొంత మంది తనను సంప్రదించి పరిచయం చేసుకుని.. తాము అప్పర్ సర్క్యూట్ షేర్లు, ఐపీఓలు, ఓటీసీ ట్రేడింగ్ మొదలైన వాటిని సిఫారసు చేశారని బాధితుడు తెలిపాడు. వారి మాటలు నమ్మి రూ. 52,29,500 లను పెట్టుబడిగా పెట్టానని, తర్వాత వారు స్పందించలేదు... దీంతో సైబర్ పోలీసులను ఆశ్రయించానని తెలిపాడు. నిందితుడు ప్రతీక్ శుక్లా ఈ కేసులో ఖాతాలను సరఫరా చేయడంతో పాటు ఖాతాదారుడు కావడంతో అతనిని అరెస్ట్ చేశామని, అతనిపై 9కేసులు ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు.

పాన్నాల ఇంట్లో చోరీ కేసు..ముగ్గురు నిందితులు అరెస్ట్

బంజారాహిల్స్,ఏప్రిల్ 21: మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య నివాసంలో చోరీకి పాల్పడిన ఘటనలో ముగ్గురు నిందితులను ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 92లో నివాసం ఉంటున్న మాజీ మంత్రి. బీఆర్ఎస్ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో జనవరి 10న జరగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. చోరీ తర్వాత సరైన ఆధారాలు లభ్యం కాకపోవడంతో దర్యాప్తు ముందుకు సాగలేదు. కాగా.. ఇటీవల జూబ్లీహిల్స్ రోడ్ నం.87లో నివాసం ఉంటున్న వ్యాపారి సురేందర్‌రెడ్డి ఇంట్లో చోరీ కోసం వచ్చిన ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన డ్రైవర్ రాజ్‌కుమార్‌పాండేను పోలీసులకు అప్పగించారు.అతడి వేలిముద్రలు.. పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ సందర్భంగా లభ్యమయిన వేలిముద్రలతో సరిపోయాయి. విచారణలో నేరం ఒప్పుకున్నాడు. దీంతో ముగ్గురు నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు.

భోజనం విషయంలో గొడవ..
యువకుడి పై కత్తితో దాడి.. చికిత్స పొందుతూ మృతి

మస్సురాబాద్, ఏప్రిల్ 21: వాటర్ ప్లాంట్‌లో పనిచేసే సిబ్బంది మధ్య భోజనం విషయం లో వివాదం తలెత్తింది. భోజనం తమకు పెట్టకుండా కుక్కలకు పెడుతున్నావ్ అంటూ ఆగ్రహం చెందిన ఇద్దరు యువకులు కత్తితో.. మరో యువకుడిపై దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలైన అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అబ్బుల్లాపూర్ మెట్, కుత్బుల్లాపూర్ కు చెందిన ముద్దం వెంకటేశ్.. నాగోల్ హిందూ అరణ్య అపార్టుమెంట్ ఎదురుగా శ్రీకృష్ణ వాటర్ ప్లాంట్‌ను నడుపుతున్నాడు. ఇందులో చత్తీస్‌ఘడ్‌కు చెందిన దేవీరామ్ (24) అనే యువకుడు పనిచేస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం దేవీరామ్ గ్రామం నుంచి ముఖేశ్‌కుమార్, యోగేశ్‌కుమార్‌లు వచ్చి అందులో పనిచేస్తున్నారు. అయితే వారిద్దరిపై దేవీరామ్ పెత్తనం చేస్తూ.. బెదిరింపుల